www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 9 ఏప్రిల్ 2024
7
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





విద్యుత్ వినియోగంపై సూచనలు

నెల్లూరు : జిల్లాలో విద్యుత్ వినియోగం గత ఏడాది కంటే ఈ ఏడాది సుమారుగా 20 లక్షల యూనిట్లు వరకు పెరిగిందని జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ వి.విజయ్ అన్నారు. సోమవారం విద్యుత్తు భవన్‌లో ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యవసర పనులకు మాత్రమే విద్యుత్ వినియోగించాలని వినియోగదారులకు విజ్ఞప్తి చేశారు. జిల్లాలో వినియోగదారుల విద్యుత్తు వినియోగాన్ని పరిశీలించిన సిఎండి కె.సంతోషరావు అదనంగా 15 మిలియన్ యూనిట్లు కోటాను కేటాయించారన్నారు. ప్రతి మనిషికి ప్రాథమిక అవసరాలలో విద్యుత్ ఒక భాగం అయిందని ఎండల తీవ్రత అధికంగా ఉన్నది చిన్నపాటి అంతరాయాలకు కూడా ప్రజలు సహించే పరిస్థితులు లేవని కావున అధికారులు సిబ్బంది లైన్లను, ట్రాన్స్‌ఫార్మర్లను ముందస్తుగా మరమ్మతులు చేసి కోవాలని అత్యవసర పనులకు మాత్రమే విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.


వి.విజయ్, ఎస్ఇ, విద్యుత్ శాఖ

వలంటీర్లు 'అయ్యో' పోయే..!

-981మంది రాజీనామా..!
-ప్రభుత్వం ఆమోదం
-ఇప్పుడు లబోదిబో..

రాజకీయ వ్యూహంలో భాగంగా జిల్లాలో వలంటీర్ల ఉద్యోగాలు పోగొట్టుకున్నారు. పింఛన్ల పంపిణీ వ్యవహారంలో వైసిపి నేతల ఒత్తిడి కారణంగా జిల్లాలోని 13 వేల మంది వలంటీర్లలో 981 మంది తమ బాధ్యతలకు రాజీనామా చేశారు. దీనిని అధికారులు ఆమోదం తెలిపారు. జిల్లా వ్యాపితంగా 3.19 లక్షల మంది పింఛన్ దారులకు రూ.95 కోట్లు పంపిణీ చేశారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి చేశారు. వచ్చే నెల నుంచి పింఛన్లకు అలవాటు పడతారని అదికారులు చెబుతున్నారు.

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

వైసిపి, ఎన్నికల మైలేజ్‌లో కొందరు వలంటీర్లు అత్యుత్సాహం ప్రదర్శించి ఉన్న ఉద్యోగ అవకాశాలు కోల్పోయారు. ప్రతి నెలా ఒకటో తేదీ ఇంటింటికి వెళ్లి వలంటీర్లు పింఛన్లు పంపిణీ చేసేవారు. రాష్ట్ర ఎన్నికల సంఘం సచివాలయం ద్వార పింఛన్లు పంపిణీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈనెల 3వతేదీ నుంచి జిల్లా వ్యాపితంగా ఉన్న 3.19 లక్షల మంది పింఛన్ దారులకు 4వతేదీ నాటికి అందజేశారు. ఐదో తేదీన ఇంటికి వెళ్లి సచివాలయ సిబ్బంది అందజేశారు. జిల్లా వ్యాపితంగా 98 శాతం పింఛన్లు పూర్తి చేశారు. పింఛన్ వివాదాన్ని టిడిపికి చుట్టాలని అధికార వైసిపి ప్రయత్నాలు చేసింది. జిల్లా వ్యాపితంగా వలంటీర్లను ఇందుకోసం ఉపయోగించుకుంది. జిల్లా వ్యాపితంగా 13 వేల మంది వలంటీర్లు పనిచేస్తున్నారు. వైసిపి నేతలు వారిపై ఒత్తిడి తెచ్చి రాజీనామాలు చేయాలని ఆదేశాలిచ్చారు. కొందరు వలంటీర్లు చెప్పిందే తడువుగా రాజీనామాలు చేశారు. తామంతా జగన్ విజయం కోసం పనిచేస్తామని, ఆయన ముఖ్యమంత్రి అయ్యాక మళ్లీ వలంటీర్లుగా చేరుతామని ప్రకటించారు. టిడిపి నేతలు తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా వలంటీర్ వ్యవస్థ ఉంటుందని ప్రకటించారు. వైసిపి నేతల రాజకీయాలకు జిల్లాలో 981 మంది వలంటీర్లు రాజీనామా సమర్పించారు. అధికారులు వీటికి ఆమోదం తెలిపారు. 25మందిని ఉద్యోగం నుంచి టెర్మినేట్ చేశారు. మొత్తం 981 మందిలో కావలి మున్సిపాలిటీలో 368 మంది రాజీనామా చేశారు. కొవడలూరులో 156 మంది, నెల్లూరు నగరంలో 37 మంది, నెల్లూరు రూరల్‌లో 25 మంది, విడవలూరులో 80, వెంకటాచలం 39, మనుబోలు 19, దగదర్తిలో 52, ఏఎస్‌పేటలో 2, అనంతసాగరం 1, ఆత్మకూరు రూరల్ 10, ఆత్మకూరు పట్టణం 2, బోగోలు 1, బుచ్చిరెడ్డిపాళెం 22, చేజర్ల 5, గుడూరు 3, ఇందుకూరుపేట 46, జలదంకి 3, కావలి రూరల్ 11, కొండాపురం 4, కోవూరు 36, లింగసముద్రం 2, ముత్తుకూరు 10, పొదలకూరు 5, సంగం 1, సీతారామపురం 1, టిపి గూడూరు 9, ఉలవపాడు 1, విడవలూరు 80 వలేటివారిపాళెం 2 మంది వలంటీర్లు రాజీనామా చేసిన వారిలో ఉన్నారు. సుమారు 1220 మంది విధుల్లోనే ఉన్నారు. అందరూ వలంటీర్లు రాజీనామా చేస్తున్నారు. జగనన్నకు మద్దతు తెలపాలని వైసిపి నేతలు చెప్పిన మాటలకు ఉత్సాహంతో రాజీనామా చేసిన వలంటీర్లు ఇప్పుడు లబోదిబో అంటున్నారు.అధికారులు వీరి రాజీనామాను ఆమోదించడంతో రేపు కొత్త ప్రభుత్వం వస్తే తమ పరిస్థితి ఏమిటనే ఆందోళన చెందుతున్నారు.


వలంటీర్ల రాజీనామా చేస్తున్న దృశ్యం


నెల్లూరు నగర సిపిఎం అభ్యర్థిగా

ప్రజా ఉద్యమనేత మూలం రమేష్

ఇండియా కూటమి మద్దతు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ప్రజా ఉద్యమ నేత, 40 ఏళ్లుగా ప్రజల పక్షాన పోరాటం సాగిస్తున్న మూలం రమేష్‌ను సిపిఎం నెల్లూరు నగర నియోజకవర్గ అభ్యర్థిగా ప్రకటించింది. ఈ మేరకు సోమవారం సిపిఎం రాష్ట్ర కమిటీ అభ్యర్థి పేరును ప్రకటించింది. ఇండియా కూటమిలోని సిపిఐ, కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ, విసికె పార్టీలు మూలం రమేష్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. సిపిఎం నెల్లూరు నగర నియోజకవర్గ అభ్యర్థిగా బరిలో ఉన్న మూలం రమేష్ 1962లో మూలం లక్ష్మయ్య, మూలం సుబ్బమ్మల దంపతులకు నెల్లూరు నగరంలో జన్మించారు. నెల్లూరు నగరంలోనే ప్రాథమిక, హైస్కూల్ విద్యను పూర్తి చేశారు. వి.ఆర్ కాలేజ్ నుంచి బిఎస్‌సి డిగ్రీ పొందారు. సాధారణ మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన ఆయన విద్యార్థి దశ నుంచే వామపక్ష విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐలో పనిచేశారు. తన జీవితాన్ని ప్రజలకే అంకితం చేశారు. సిపిఎంలో పూర్తి కాలం కార్యకర్తగా పనిచేస్తున్నారు. సారా వ్యతిరేక ఉద్యమం, అక్షరాస్యత, విద్యుత్ ఉద్యమాలు, నెల్లూరు జిల్లా సమగ్రాభివృద్ధికి పాదయాత్రలు, మత సామరస్యం, ఇళ్ల స్థలాల పోరాటాలు, రేషన్ కార్డులు, కరెంటు బిల్లుల తగ్గింపు, ఇంటి పన్నులు, ఇలా జరిగిన అనేక ప్రజా పోరాటాల్లో రమేష్ అగ్రభాగాన నిలిచారు. 1996–2000 వరకు మున్సిపల్ కౌన్సిలర్, 1983–86 వరకు ఎస్ఎఫ్ఐ వి.ఆర్ కాలేజి నాయకునిగా, 1995లో డివైఎఫ్ఐ నగర కార్యదర్శిగా, రాష్ట్ర కమిటీ సభ్యులుగా, 2008లో సిఐటియు నగర కార్యదర్శిగా, రాష్ట్ర కమిటీ సభ్యులుగా పనిచేశారు. ప్రస్తుతం సిపిఎం జిల్లా కార్యదర్శిగా, రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులుగా కొనసాగుతున్నారు. అతి సాధారణ జీవన శైలి కొనసాగిస్తూ, ప్రజల కోసం నిరంతరం పోరాటం చేసే వ్యక్తిని సిపిఎం నగర అభ్యర్థిగా ప్రకటించింది. ప్రస్తుతం నగరంలో ఇతర పార్టీల నుంచి పోటీచేస్తున్న అభ్యర్థులకు భిన్నమైన వ్యక్తి రమేష్‌ను ప్రజల్లో పేరుంది. నెల్లూరు నగరంలో త్రిముఖ పోటీ నెలకొంది.


మూలం రమేష్, సిపిఎం అభ్యర్థి
(నెల్లూరు నగర నియోజకవర్గం)



క్రీడాకారులకు సహకారం

ప్రజాశక్తి-కందుకూరు : క్రీడాకారులకు తన సహకారం అందించడంతోపాట వారి సమస్యలను పరిష్కరిస్తానని టిడిపి నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు యువ నాయకులు ఇంటూరి రాజేష్ అన్నారు. సోమవారం ఉలవపాడు జి వి ఎస్ ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా నిర్వహించ తలపెట్టిన టెన్నిస్ క్రికెట్ టోర్నమెంటును రాజేష్ ప్రారంభించారు. కోల్లాసాన్ని పెంపొందిస్తా యన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు అవసరమన్నారు. గ్రామీణ స్థాయిలో క్రీడా పోటీలు నిర్వహించడం ద్వారా క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయవచ్చన్నారు. కార్యక్రమంలో ఆర్గనైజర్ టి కోటేశ్వరరావు, ఉలవపాడు మండల టిడిపి నాయకులు ఆవుల నరసింహారావు ,పెను గొండయ్య, భాస్కర్, గిరి, నాళం పరమేశ్వర్, దామచర్ల సుబ్బారావు పాల్గొన్నారు.

రాష్ట్రానికి బిజెపి ద్రోహం

వంతపాడే పార్టీలకు గుణపాఠం చెప్పాలి - సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

ప్రజాశక్తి-నెల్లూరు : రాష్ట్రానికి ద్రోహం చేసిన బిజెపికి వైసిపి, టిడిపిలు వంతపాడుతున్నాయని, అధికారం కోసం స్వార్థపూరిత రాజకీయ ధోరణి అవలంభిస్తున్న పార్టీలకు ప్రజలు తమ ఓటుతో తగిన గుణపాఠం చెప్పాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ పిలుపునిచ్చారు. సోమవారం సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో 4, 5వ డివిజన్ పరిధిలోని జాకీర్‌హుస్సేన్ నగర్ ప్రాంతంలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో బీడీ, చుట్టలు చుట్టి జీవనం సాగించే కుటుంబాలు ఎక్కువ సంఖ్యలో ఉన్నాయన్నారు. వీరందరూ గడిచిన కొన్నేళ్లుగా ఈ ప్రాంతంలో నివాసాలు ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం నివాసం ఉన్న ప్రతి కుటుంబానికి ఇంటి పట్టా అందజే యడంతోపాటు రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఆ ప్రాంతంలో మైనార్టీ సోదరులు ఎక్కువగా నివాసముంటున్నారని, వీరందరూ కేంద్రం నూతనంగా అమలు చేయాలని భావిస్తున్న సిఎఎ చట్టం వల్ల తమకు అన్యాయం జరుగుతుందని, తీవ్ర భయాందోళనలకు గురౌతున్నారన్నారు. బీడి, సిగార్ కార్మికులకు సంక్షేమ చట్టం చేయాలని, ఈ కార్మికులకు కనీస వేతనం అందజేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మూలి వెంగయ్య మాట్లాడుతూ శ్రామిక, కార్మిక సమస్యలపై అనునిత్యం పోరాటం చేస్తున్న సిపిఎం పార్టీకి చెందిన అభ్యర్థికి ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఐద్వా సంఘం నాయకురాలు షేక్ మస్తాన్‌బీ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి నిరుపేదల సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తున్నటువంటి నిస్వార్థ పరులని, కార్మికుల, ఉద్యోగుల సమస్యల కోసం పోరాటాలు చేసి ప్రభుత్వం నుంచి అనేక రకాలైన నిర్బాంధాలను ఎదుర్కొన్నారని , అటువంటి వ్యక్తికి ఓట్లు వేసి గెలిపించి చట్టసభలకు పంపిస్తే ప్రజా సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం, మౌళిక వసతులు కల్పన కోసం ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు ప్రజల మనిషిగా సిపిఎం అభ్యర్థికి ఓట్లు వేసి గెలిపించాలన్నారు. సిపిఎం నాయ కులు కత్తి శ్రీని వాసులు, జి.నాగేశ్వరరావు, మూలం ప్రసాద్, డివైఎఫ్ఐ నాయకులు ఎం.వి. రమణ, బి.పి నరసింహా, కత్తి పద్మా, టి.వి.వి. ప్రసాద్, ఎస్‌కె రవూఫ్, ఎస్‌డి రవూఫ్, ఎస్‌కె రియాజ్, ఏమేలు, చిరంజీవి, ఆటో యూనియన్ నాయకులు రాజా , కోటేశ్వరరావు, వేణు పాల్గొన్నారు.


ప్రచారం చేస్తున్న సిపిఎం నాయకులు

ప్రజలు పోలింగ్‌కు సిద్ధం కావాలి

మీడియా సెంటర్‌లో కలెక్టర్

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి : ప్రజలు స్వేచ్ఛాయుతంగా ఎన్నికలకు సిద్ధం కావాలని, ప్రభుత్వం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తుందని కలెక్టర్ హరినారాయణన్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని డిఆర్‌డిఎ హాల్లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్‌ను ఎస్‌పి అరీఫ్ హఫీజ్ ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 18 చెక్‌పోస్టులు ఏర్పాటు చేశామని తెలిపారు. ఇప్పటి వరకు రూ.1.96 కోట్లు విలువైన నగదు, మద్యం, బంగారు, వెండి సీజ్ చేశామని చెప్పారు. భారత ఎన్నికల సంఘం నిబంధనలను తూచా తప్పకుండా పాటిస్తూ, జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పక్కాగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ ప్రకటిం చేందుకు వారం ముందే ఎన్నికల ఏర్పాట్లు మొదలుపెట్టినట్లు చెప్పారు. ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అమలు చేస్తున్నట్లు చెప్పారు. కోడ్ ఉల్లంఘనకు సంబంధించి వస్తున్న ఫిర్యాదులను ఎప్పటి కప్పుడు పరిష్కరి స్తున్నట్లు పేర్కొన్నారు. సివిజిల్ ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా ఇప్పటివరకు 257 ఫిర్యాదులొచ్చాయని తెలిపారు. ఫిర్యాదు వచ్చిన 100 నిమిషాల్లోనే పరిష్కరించే చర్యలు చేపట్టినట్లు చెప్పారు. జిల్లాలో నగదు, మద్యం, ఇతర వస్తువుల తరలింపుపై ప్రత్యేక దృష్టిపెట్టామని, జిల్లావ్యాప్తంగా 18 చెక్ పోస్టులను ఏర్పాటు చేసి గట్టి నిఘా పెట్టామన్నారు. జిల్లా సరిహద్దులు, ప్రధాన మార్గాల్లో ముమ్మరంగా తనిఖీలు చేపట్టినట్లు చెప్పారు. జిల్లాలో ఇప్పటివరకు 1200 లీటర్లు రూ.7.50 లక్షలు విలువైన మద్యం, 92 లక్షల నగదు, 88 లక్షల బంగారు, వెండి, 7 లక్షలు విలువైన ఇతర వస్తువులను మొత్తం రూ.1.96 కోట్ల విలువైన సామగ్రిని సీజ్ చేసినట్లు వివరించారు. ఈనెల 10 నుంచి ప్రతి నియోజకవర్గంలో 3 ఎస్‌ఎస్‌టి (స్టాటిస్టిక్స్ సర్వయివల్ టీమ్స్) బృందాలను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఎంసిసి బృందాలు నిరంతరం కోడ్‌ను పక్కాగా అమలు చేసేందుకు పనిచేస్తున్నట్లు చెప్పారు. సమావేశంలో ఎస్‌పి ఆరీఫ్ హఫీజ్, జెసి సేతు మాధవన్, డిడి సదారావు, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కలెక్టర్, ఎస్‌పి

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-కందుకూరు : ఉలవపాడు మండలం కరేడు పంచాయతీ మర్రిచెట్టు సంఘం ఎస్‌టి కుటుంబాలు నియోజకవర్గ టిడిపి కూటమి ఎంఎల్‌ఎ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరావుకి సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. గ్రామ టిడిపి నాయకులు పొట్లూరి శివన్నారాయణ, యాకసిరి శ్రీను ఆధ్వర్యంలో సోమవారం పలు కుటుంబాల వారు నాగేశ్వరరావు సమక్షంలో పసుపు కండువాలు కప్పుకున్నారు. చలంచర్ల ప్రసాద్, చేవూరి బాలయ్య, నాగముక్కల లక్ష్మణ్, చేవూరి శ్రీనివాసులు, ఆదుర్తి శ్రీను, పోట్లూరి శ్రీను, కత్తి ఆంజనేయులు, చలంచర్ల సురేష్, మానికల చెంచయ్య, కత్తి నారాయణ, తలపల ఫిలిప్, పొట్లూరి తిరుమల, పొట్లూరి వెంకటేశ్వర్లు, చలంచర్ల గిరి, యాకసిరి వెంకయ్య, కత్తి సాంబయ్య, తలపల శ్రీను, కొమరగిరి దుర్గాప్రసాద్, తాటి రాజయ్య, యాకసిరి శ్రీను, ఇండ్ల చందు ఉన్నారు.

ఆడియో కలకలం..!

ప్రశాంతిరెడ్డిపై నల్లపరెడ్డి విమర్శలు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి : కోవూరు నియోజకవర్గంలో ఆడియో హల్ చల్ చేస్తుంది. టిడిపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి నల్లపరెడ్డి రాజేంద్ర నాథ్‌రెడ్డిలతో మాట్లాడిన ఆడియోను వైసిపి నేతలు విడుదల చేశారు. సోమవారం వైసిపి జిల్లా కార్యాలయంలో ఎంఎల్‌ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి సోదరులు నల్లపరెడ్డి రాజేంద్రనాద్‌రెడ్డి మీడి యా సమావేశంలో మాట్లాడారు. గతంలో తన సోదరులు నల్లపరెడ్డి ప్రసన్నకు మార్‌రెడ్డిపై ఓ వీడియో రిలీజ్‌చేశానని, అది ఎప్పుడు తన కుటుంబంలో ఉండే చిన్నపాటి సమస్యేనన్నారు. ఇటీవల వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తనను ఫోన్ చేసిందని, అందులో అనేక విషయాలు చెప్పారని తెలిపారు. తనకు వైసిపి వీడడం ఇష్టం లేదని, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి బలవంతం చేస్తు న్నారని, టిడిపి నేతలు తనను కావలి, కోవూరు, కందుకూరు, సర్వేపల్లి నుంచి పోటీచేయాలని కోరానని అందులో తెలిపారు. సమావేశంలో ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డి, కోవూరు నియోజకవర్గ నేతలు పాల్గొన్నారు.

పోలీసుల కవాతు

ప్రజాశక్తి - లింగసముద్రం : సార్వత్రిక ఎన్నికల దష్ట్యా పౌరులు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోనేందుకు పోలీసులు తగిన చర్యలు తీసుకుంటున్నారు. సోమవారం గుడ్లూరు సిఐ బీవివి.సుబ్బారావు ఆధ్వర్యంలో లింగసముద్రం ఎస్ఐ ఎం.బాజీ బాబు వారి పోలీస్ స్టేషన్ సిబ్బంది,కేంద్ర బలగాలతో కలిసి మొగిలిచర్ల, లింగసముద్రం, వి.ఆర్ కోట గ్రామాలలో మార్చ్ ఫాస్ట్ నిర్వహించారు.

'ఆక్స్‌ఫర్డ్'లో ముందస్తు ఉగాది సంబరాలు

-కందుకూరు : పట్టణంలోని పామూరు రోడ్డులోని బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ ఒలంపియాడ్ పాఠశాలలో సోమవారం ముందస్తుగా ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలుగువారి నూతన సంవత్సరం సందర్భంగా ఉగాది లక్ష్మి పూజ చేసి విద్యార్థులకు ఉగాది పచ్చడిని పంచిపెట్టారు. విద్యార్థిని విద్యార్థులు సాంప్రదాయ వస్త్రాలతో ప్రాంగణాన్ని అలరించారు. ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర రావు ఉగాది విశిష్టను వివ రించారు. .పాఠశాల డైరెక్టర్ బాల భాస్కర రావు మాటాడారు. విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర రావు, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు,డైరెక్టర్స్ జి.బాల భాస్కర రావు,బి.నరేంద్ర బాబు ఉన్నారు.

ఉగాది శుభాకాంక్షలు

ప్రజాశక్తి- కందుకూరు : ఎంఎల్‌సి కంచర్ల శ్రీకాంత్ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. పండుగను ప్రతి ఒక్కరూ ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. నియోజకవర్గ ప్రజలకు టిడిపి కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో ప్రజలు తలపెట్టబోయే పనులన్నీ విజయవంతం కావాలని ఆయన కాంక్షించారు. టిడిపి నెల్లూరు పార్లమెంటు టిడిపి ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ కందుకూరు నియోజకవర్గ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల ఆశలు ఆకాంక్షలన్నీ నెరవేరాలని ఆకాంక్షించారు.

నగదు, మద్యం అక్రమ రవాణాపై పటిష్ట నిఘా

ప్రజాశక్తి-నెల్లూరు : జిల్లాలో సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నగదు, మద్యం అక్రమ రవాణాపై నిఘా పెంచాలని జిల్లా కలెక్టర్ ఎం. హరి నారాయణన్ అధికారులను ఆదేశించారు. సోమ వారం స్థానిక కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, పోలీసు అధి కారులతో కలెక్టర్ ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించ డానికి ఎన్నికల సంఘం మార్చి 18న నోటిఫికేషన్ జారీ చేస్తుందన్నారు. జిల్లాలో సార్వత్రిక ఎన్నికలు సజావుగా ప్రశాంతంగా నిర్వహించడానికి చర్యలు తీసుకోవాలని అధి కారులకు సూచించారు. జిల్లాలో ఎన్నికల నేపథ్యంలో 18 ప్రాంతాల్లో చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో చెక్ పోస్టులతో పాటు జిల్లా సరిహద్దుల్లో ,జాతీయ రహదారులపై మద్యం, నగదు అక్రమ రవాణా జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులు ఆదేశించారు. జిల్లాలో ఇప్పటివరకు ఒక కోటి 96 లక్షల రూపాయల నగదు, మద్యాన్ని సీజ్ చేశామన్నారు. చెక్ పోస్ట్ తనిఖీలలో పట్టుబడ్డ రూ. 10 లక్షల లోపు నగదును జిల్లా ట్రెజరీలలో ఉంచాలన్నారు.అలాగే రూ. 10 లక్షలు దాటిన నగదును ఇన్ కమ్ టాక్స్ అధికారులకు సమాచారం అందజేయాలన్నారు. తనిఖీలలో పట్టుబడ్డ నగదును 24 గంటల్లోగా డిస్ట్రిక్ట్ గ్రీవెన్స్ కమిటీ ముందు ఉంచి వాటికి ఆధారాలు ఉంటే నగదు తిరిగి ఇవ్వాలన్నారు. తనిఖీలలో పట్టుబడ్డ నగదుకు ఆధారాలు లేనట్లయితే పోలీస్ అధికారులు ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేసి అధి కారులకు సమాచారం ఇవ్వాలన్నారు. సి విజిల్ యాప్ లో వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించడానికి చర్యలు తీసుకున్నా మన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకున్నామని కలెక్టర్ చెప్పారు. ఈనెల10వ తేదీ నుండి అన్ని నియోజకవర్గాల్లో స్టాటిక్ సర్వేలేన్స్ టీమ్స్ చురుకుగాపని చేయాలని ఆయన అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఎస్.పి కె .ఆరిఫ్ హఫీస్, జాయింట్ కలెక్టర్ సేదు మాధవన్ జిల్లా రెవిన్యూ అధికారి ఎస్ .లవన్న, నోడల్ ఆఫీసర్లు ఉన్నారు.



ప్రజా సమస్యలు పరిష్కరిస్తాం..

కందుకూరు : వైసిపి కార్యాలయంలో కందుకూరు నియోజకవర్గం ఎంఎల్‌ఎ అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్‌ని గుండ్లపాలెంకు చెందిన సీనియర్ నాయకులు, గుడ్లూరు మండల మాజీ ఎంపీపీ ఇండ్ల శ్రీనివాసులు మర్యాద పూర్వకంగా కలిశారు. బుర్రా మధుసూదన్ యాదవ్ స్పందించి అన్ని వర్గాల ప్రజలను కలువ్రకుంటామన్నారుడ్‌పిటిసి బాపిరెడ్డి, జె సి ఎస్ కన్వీనర్, గాజుల కిషోర్, లింగసముద్రం ఎంపీపీ పెన్నా కష్ణయ్య, శ్రీను, కొవ్వూరు మల్లికార్జున ఉన్నారు.

వైసిపి మాపై దుష్ప్రచారం

వేమిరెడ్డి దంపతులు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

వైసిపి ఒడిపోతుందని తెలిసే ఇలాంటి అసత్య ప్రచారం చేస్తుందని, ఆ పార్టీకి ఆ పార్టీ ముఖ్య నాయకులకు ప్రజలు త్వరలోనే తగిన బుద్ధి చెబుతారని నెల్లూరు పార్లమెంటు ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎంఎల్‌ఎ అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిలు అన్నారు. నెల్లూరు జిల్లా కొడవలూరు మండలం, నార్త్ రాజుపాలెంలో పలువురు ముఖ్య నాయకులు వైసిపి నుంచి టిడిపిలో చేరారు. వేమిరెడ్డి దంపతులు వారికి కండువాలు వేసి ఆహ్వానించారు. వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ... వైసిపి నాయకులు విజయ సాయి రెడ్డి, ప్రసన్నకుమార్‌రెడ్డి, రాజేంద్రరెడ్డి, తదితరులు తమపై దుష్ప్రచారం చేస్తూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. కోవూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా నారా చంద్రబాబునాయుడు తనను ప్రకటించినప్పటి నుంచి ఇలాంటి ఫేక్ ప్రచారాలు అనేకం చేశారని వివరించారు. వైసీపీ బతుకే ఫేక్ ప్రచారాలపై ఆధారపడి ఉందన్నారు. ఈ ఫేక్ పార్టీని ఇంటికి సాగనంపే రోజులు త్వరలోనే ఉన్నాయన్నారు. ఢిల్లీ నుంచి ఎంపి అభ్యర్థిగా ఇక్కడికి వచ్చిన విజయసాయిరెడ్డి జిల్లాకు ఏం చేశారో చెప్పి ఓట్లు అభ్యర్థించాలని డిమాండ్ చేశారు. మహిళలు, యువకులు ఇలాంటి ఉన్మాద పార్టీకి ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పాలన్నారు. విజయసాయిరెడ్డి, ప్రసన్న విచక్షణ మరచి మాట్లాడుతున్నారని, ఏం మాట్లాడుతున్నారో వాళ్లకే తెలియడం లేదని విమర్శించారు. ఎరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. మేము పార్టీ మారినప్పటి నుంచి వైసీపీ నాయకులు చీప్ పాలిటిక్స్ ఆడుతున్నారన్నారు. నిన్నటికి నిన్న మేము పార్టీ మారుతున్నట్టు ఓ దుష్ప్రచారం చేశారని, ఈరోజు ఇంకో ప్రచారం చేసి వికృతానందం పొందుతున్నారన్నారు. ఓడిపోతారన్న భయంతోనే ఏవేవో ప్రచారం చేస్తున్నారన్నారు. విజయ సాయి రెడ్డి వయసుకు ఇలాంటి ఛీప్ పాలిటిక్స్ ప్లే చేయడం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు.

మా దగ్గర మీ ఆడియోలున్నాయ్..


మహిళలపై విమర్శలు తగవు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ఒక మహిళా ఎంఎల్‌ఎ అభ్యర్థిపై ఇలాంటి ఆరోపణలు, ఆడియోలు లీక్ చేస్తున్నారని,తమ వద్ద మీ ఆడియోలున్నాయని డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్‌యాదవ్ అన్నారు. సోమవారం తన కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. 75 సంవత్సరాల రాజకీయ చరిత్రలో జిల్లాలో ఒక మహిళను టార్గెట్ చేయడం నీచమైన సంస్కృతి అన్నారు. విజయసాయిరెడ్డి ఉన్న టీమ్‌లు కోట్ల రూపాయలు దండుకొని ఉన్నది లేనట్లు సృష్టిస్తున్నారని విమర్శించారు. రాజేంద్రకు సంబందించి తమ వద్ద ఆడియోలున్నాయని తెలిపారు. వాటిని బయటపెడితే బయట తిరగలేరన్నారు. చెల్లిలు వరసైన ప్రశాంతిరెడ్డిపై నీచమైన రాజకీయాలు చేస్తున్న నల్లపరెడ్ల సోదరులను ప్రజలు నమ్మరన్నారు. రాజకీయాల్లో చేసిన అభివృద్ధి చెప్పుకోవాలి తప్ప వ్యక్తిగత విమర్శలు కాదన్నారు.

'వరికూటి'ని కలిసిన 'బుర్రా'

ప్రజాశక్తి - లింగసముద్రం : వైసిపి లింగసముద్రం మండలం జేసిఎస్ కన్వీనర్, పార్టీ సీనియర్ నాయకులు వరికూటి కష్ణారెడ్డిని కందుకూరు నియోజకవర్గం వైసిపి అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ కలిశారు.సోమవారం ఉదయం లింగసముద్రంలోని కష్ణారెడ్డి నివాసానికి వచ్చిన మధుసూదన్ యాదవ్ కు ఆయన స్వాగతం పలికారురాను ఎన్నికల్లో తనకు మీ మద్దతు తెలపాలని పార్టీలో అందరినీ కలుపుకొని తన గెలుపు కషి చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన కష్ణారెడ్డి చేస్తానని హామీ ఇచ్చారు. మధుసూదన్ యాదవ్ ను శాలువాతో సత్కరించారు లింగసముద్రం సర్పంచ్ పులి రాఘవులు,పెంట్రాల సర్పంచ్ మన్నేపల్లి బాబురావు, ఎంట్రాల ఎంపీటీసీ భర్త ఎడవల్లి దాసు,బత్తిన మధు,షేక్ హజరత్,లింగసముద్రం వైసిపి నాయకులు నారపరెడ్డి, ఆర్‌ఆర్ పాలెం వైస్ ప్రెసిడెంట్ వెంకట్రావు తదితరులు బుర్రాను కలిశారు.



నిరంతరాయంగా వాహనాలు తనిఖీ

ప్రజాశక్తి-నెల్లూరు : జిల్లాలో ఎన్నికల కోడ్ అమలవుతున్న నేపథ్యంలో ఇతర ప్రాంతాల నుంచి జిల్లాలోకి ప్రవేశించే అన్ని మార్గాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి నిరంతరం వాహన తనిఖీలు నిర్వహించాలని ఎస్‌పి కె.ఆరీఫ్ హాఫీజ్ పోలీసు అధికారులు పిలుపు నిచ్చారు. సోమవారం ఆయన పోలీసు ఉన్నతా ధికారులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నిరంతరం వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి అక్రమ నగదు, మద్యం, నాటు సారా, గంజాయి మొదలగు ఇతర అక్రమ రవాణాను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఇటీవల తగిన రశీదులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న రూ.72,000/- నగదును కండలేరు పరిధిలో స్వాధీనం చేసుకున్నామన్నారు. కొడవలూరు పరిధిలో 30, అల్లూరు-13, బాలాజీ నగర్-10, ఎస్‌ఈబి-204 బాటిల్స్, మొత్తం 257 మద్యం బాటిల్స్, సుమారు విలువ రూ.39,786/- లను సీజ్ చేశామన్నారు. ఎక్కడైనా ఎన్నికల నియమావళిని అతిక్రమించిన యెడల సి-విజిల్ యాప్ ద్వారా (లేదా) టోల్ ఫ్రీ నంబర్ డయల్ 112, లేదా దగ్గరలోని సంబంధిత పోలీసు స్టేషన్ నందు ఫిర్యాదు చేయవచ్చున్నారు. ఫిర్యాదు చేసిన, సమాచారం అందజేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

వైసిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-కందుకూరు : లింగసముద్రం మండలంలోని చీమల పెంట టిడిపి సీనియర్ నాయకులు మణికొండ బ్రహ్మయ్య చౌదరి టిడిపికి రాజీనామా చేసి సోమవారం కందుకూరు వైసిపి అభ్యర్థి మధుసూదన్ యాదవ్ సమక్షంలో వైసిపిలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులం, మతం ప్రాంతం పార్టీ చూడకుండా సంక్షేమం చేస్తున్న జగనన్న పరి పాలనకు ఆకర్షితులై పార్టీలో చేరుతు న్నామని తెలిపారు. లింగసముద్రం మండలం వైఎస్‌ఆర్‌సిపి పార్టీ అధ్యక్షులు పి తిరుపతిరెడ్డి,ఎంపీపీ పెన్నా కష్ణయ్య చీమల పెంట వైసిపి నాయకులు రూబేను ఆమెన్ జకరయ్య మోజెస్ ఏసేబు కష్ణ ఉన్నారు

పూరిల్లు దగ్ధం

ప్రజాశక్తి- గుడ్లూరు : గుడ్లూరులోని బిసి కాలనీలో బంక మాల్యాద్రి కి చెందిన పూరిల్లు నిప్పు రవ్వలు అంటుకుని దగ్ధమైన సంఘటన సోమవారం జరిగింది. బాధితుడు గుడికి వెళ్లిన సమయంలో మంటలు అంటుకోవడంతో సమీప గృహాలకు చెందిన వారు కొందరు మంటలను ఆరిపే ప్రయత్నం చేశారు. బాధితుడు ఇంటికి చేరుకునే లోగా ఇల్లు పూర్తిగా కాలిపోవడంతో సుమారు లక్షల 50 వేల రూపాయలు విలువైన ఆస్తి నష్టం జరిగినట్లు బాధితుడు గ్రామ పంచాయతీ కార్యదర్శికి ఫిర్యాదు చేశారు. కార్యదర్శి మహేష్ సంఘ టనా స్థలానికి చేరుకొని ఇల్లు దగ్ధమైన సంఘటన గురించి విచారించారు. ఇల్లు కాలిపోయిన విషయం గురించి రెవిన్యూ అధికారులకు తెలియజేస్తానని గ్రామ సచివాలయం కార్యదర్శి మహేష్ తెలిపారు.

ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరులోని 30వవార్డులో జరిగిన ఎన్నికల ప్రచారంలో బుర్రా మధుసూదన్ యాదవ్ ఆయన సతీమణి బుర్రా లక్ష్మి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ బీసీ సెల్ జిల్లా ప్రెసిడెంట జాజుల కోటేశ్వరరావు ఆలయ చైర్మన్ రావుల కొలు బ్రహ్మానందం స్థానిక సచివాలయం నాయకులు వై ప్రభాకరు, బక్కమంతుల అశోకు శ్రీనివాసరెడ్డి ఇట్టా శంకర్ ఇంటూరు మల్లికార్జున జాజుల ప్రభాకర్ మేకన బోయిన కిరణ్ దేవరాజు శ్రీను ఎల్లా వులు మురళి వైఎస్‌ఆర్ నేతలు గణేశం గంగిరెడ్డి, రేణమాల అయ్యన్న పెయ్యల వెంకటరమణయ్య , డి సీ హెచ్ మాల కొండయ్య, రావినూతల రాజు గేరా మనోహర్ నగళ నారయ్య, తానికొండ శ్రీను,షేక్ బికారి, చీమకుర్తి కష్ణారెడ్డి, జడ కోటయ్య, సంఘా నరసింహ,చింతలపూడి సురేష్ మహిళా నాయకురాలు జాజుల రజిని,జాజుల సాయి లక్ష్మి జాజుల లావణ్య, గోగినేని నాగులు శ్రీరామ కుమారస్వామి, కరేటి సుబ్బారావు ఉన్నారు.

అభివృద్ధిపై 'ఆనం' వ్యాఖ్యలు సరికాదు

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలో అభివృద్ధి జరగలేదని ఆదివారం జరిగిన ప్రజాగళంలో టిడిపి అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి వ్యాఖ్యానించడం విడ్డూరంగా ఉందని మండల వైసిపి నాయకులు ఆళ్ల రెడ్డి, అంకిరెడ్డి, బట్రెడ్డి జనార్దన్ రెడ్డి, సంపూర్ణమ్మ, నరసింహులు, శోభ, నాగేందర్ రెడ్డి, కృష్ణారెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రమైన అనంతసాగరంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనం విలువలు గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. మేకపాటి కుటుంబంలోని జగన్‌మోహన్ రెడ్డి కాంగ్రెస్‌లో బయటికి వచ్చిన తర్వాత ఎంపి పదవికి రాజీనామా చేసిన వ్యక్తి రాజమోహన్ రెడ్డి అని ఆ కుటుంబం గురించి ఆనం విమర్శించడం తగదన్నారు. పార్టీలు మారడం ఆనం చరిత్ర అని అన్నారు. మండలంలో వేల కోట్లతో సచివాలయాలు నిర్మించిన ఘనత ఎంఎల్ఎ విక్రమ్‌రెడ్డికే దక్కుతుందన్నారు. రాబోవు ఎన్నికల్లో ఆనంకు డిపాజిట్ కూడా రాదని విమర్శించారు. మేకపాటి విక్రమ్‌రెడ్డి భారీమెజారిటీ సాధిస్తారని రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి వస్తుందని, రెండోసారి సిఎంగా జగన్‌మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేస్తారని వివరించారు.

ప్రజల సంక్షేమానికి కృషి



ప్రజాశక్తి-కావలి : టిడిపికి సంపదను సృష్టించడం తెలుసని, అలా పెరిగిన ఆదాయాన్ని ప్రజల సంక్షేమం కోసం ఖర్చు చేయడమూ చంద్రబాబు నాయుడికే సాధ్యమని కావలి ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి తెలిపారు. సోమవారం కావలి పట్టణం 1వ వార్డు మద్దూరుపాడులో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. సంక్షేమానికి అన్న సీనియర్ ఎన్‌టిఆర్ బ్రాండ్ అంబాసిడర్ అన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన తరువాత రూ.20 లక్షల ఉపాధి అవకాశాలు లేదా నెలకు రూ.3వేల నిరుద్యోగ భృతి అందిస్తామన్నారు. యువతకు మెగా డిఎస్‌సి, జాబ్‌క్యాలెండర్ విడుదల చేస్తామన్నారు. జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చి ఉపాధిని నాశనం చేశాడన్నారు. టిడిపి ఉద్యోగాల్లో, కాలేజీల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు అమలు చేసిందన్నారు. టిడిపి తీసుకున్న నిర్ణయంతోనే ఆర్‌టిసిలో మహిళా కండక్టర్లకు అవకాశం కల్పించారన్నారు. ఒక ట్రాక్టర్ ఇసుక ధర ఇప్పుడు వైసిపి హయాంలో రూ.5వేలుగా ఉందని, మన కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేస్తామని తెలిపారు. గత ఐదేళ్లుగా వైసిపి అరాచకాలు శృతి మించాయన్నారు. మైనార్టీలపై వైసిపి చేస్తున్న అరాచకాల వల్ల మిస్బా, అబ్దుల్ సలీమ్‌ల కుటుంబం కూడా ప్రాణాలు కోల్పోయారన్నారు. గుంటూరులో ముస్లిం బాలికపై అత్యాచారం చేసిన నిందితుడికి వైసిపి నేరుగా బెయిల్ ఇప్పించిందని విమర్శించారు. మైనారిటీలకు 4శాతం రిజర్వేషన్ల అమలుకు టిడిపి హామీ ఇస్తుందన్నారు. 2014-2019 మధ్యకాలంలో టిడిపి సుప్రీంకోర్టులో కూడా దాని కోసం పోరాడిందన్నారు. ముస్లిముల కోసం గతంలో టిడిపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలన్నీ మళ్లీ ప్రారంభమవుతాయన్నారు. పేద ప్రజలకు టిడిపి హయాంలో 12లక్షల 50వేల టిడ్కో ఇళ్లు కట్టించామని, జగన్ రెడ్డి రాష్ట్రంలో గంజాయి, జె బ్రాండ్ మద్యం, డ్రగ్స్ తీసుకొచ్చారన్నారు. రక్షిత మంచినీటి పథకం కింద ప్రతిఇంటికి తాగునీరును అందిస్తామన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే చీప్ లిక్కర్‌ను నిషేధిస్తామన్నారు.

14 లోపు జాబితా సిద్ధం చేయాలి

ప్రజాశక్తి-ఉదయగిరి : ఉదయగిరి సెక్టార్ పరిధిలోని బూత్ లెవల్ అధికారులు అందరూ ఏప్రిల్ 14 లోపు 12డి జాబితా అందజేయాలని సెక్టార్ అధికారి ఎన్.మల్లికార్జున పేర్కొన్నారు. సోమవారం స్థానిక మండల అభివృద్ధి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ 85 సంవత్సరాలు నిండిన సీనియర్ సిటిజన్లు, దివ్యాంగులు అని ఓటర్ లిస్ట్‌లో మార్క్ చేసిన వారు ఉద్యోగస్తులు వారి జాబితాలో సిద్ధం చేయాలన్నారు. ఏప్రిల్ 18 నుంచి 20వ తేదీ లోపు జాబితాలో ఉన్న వారి ఇంటికి వెళ్లి 12డి ఫారం అందజేసి డిక్లరేషన్ తీసుకుంటామన్నారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

రైతులకు అండగా నిలుస్తా..



ప్రజాశక్తి-ఉదయగిరి : రెండు నెలల తర్వాత తెలుగుదేశం ప్రభుత్వం వస్తుందని, ఆ ప్రభుత్వంలో వ్యవసాయాన్ని పండగ చేస్తామని, అన్ని పంటలకు మద్దతు ధర కల్పించి రైతులకు వెన్నుదన్నుగా నిలుస్తామని టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి కాకర్ల సురేష్ పేర్కొన్నారు. సోమవారం వింజమూరు మండలం చాకలికొండ జనార్ధనపురం పంచాయతీల్లో పల్లెపల్లెకు కాకర్ల కార్యక్రమంలో పాల్గొన్న కాకర్ల సురేష్ పోలంనాయుడుపల్లెలో మండలిలోని వరి కోసిన పొలంలో ట్రాక్టర్‌తో దుక్కి దున్నారు. రైతన్న దగ్గరకు ఎంఎల్ఎ అభ్యర్థి పంట పొలంలో గేట్లు వేసి వెళ్లి ట్రాక్టర్ నడిపి రైతు బిడ్డ అనిపించారు. డ్రైవర్ కష్టాలు తనకు తెలుసు అని వారికి కూడా తెలుగుదేశం ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. రైతన్నలు వైసిపి ప్రభుత్వంలో అనేక కష్టనష్టాలు ఎదుర్కొంటున్నారన్నారు. టిడిపి ప్రభుత్వంలో రైతులకు సబ్సిడీ ద్వారా ట్రాక్టర్లు వ్యవసాయ పనిముట్లు ఇంజన్లు డ్రిప్ తదితర వస్తువులను ఇచ్చి ప్రోత్సహించిందని, ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత వాటన్నిటినీ రద్దు చేశారన్నారు. డ్రిప్ లేని కారణంగా రైతన్నలు పంటలు వేయడం కూడా మానేశారని తెలిపారు. డ్రిప్ ఇరిగేషన్ ద్వారా రైతన్నలకు అనేక రకాలుగా ఆదాయాలు ఉన్నప్పటికీ, సబ్సిడీని రద్దు చేసి రైతన్నల పొట్ట కొట్టారని విమర్శించారు. నాలుగు సంవత్సరాలు కాలం గిట్టుబాటు ధర లేకుండా చేసి ఎన్నికల వేళ ఇప్పుడు కపట ప్రేమ చూపిస్తున్నారని, వీటన్నిటిని గుర్తించుకొని రైతన్నలు వైసిపి ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలన్నారు. రైతుల కష్టాలను తెలుసుకొని వాటి అన్నింటిని ప్రభుత్వం రాగానే పరిష్కరించే ప్రయత్నం చేస్తానని కాకర్ల సురేష్ హామీనిచ్చారు.

గుర్తింపు లేక ఇబ్బందులు..

ప్రజాశక్తి-కావలి : జనసేన పార్టీ కావలిలో కార్యకర్తలకు గుర్తింపు ఉండటం లేదని కొందరు జన సైనికులు వాపోయారు. సోమవారం జనసేన కావలి నియోజక వర్గ యూత్ లీడర్ బేకర్ రఘు వర్మ (వంటి) కావలి జర్నలిస్ట్ క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 2014 నుండి పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పని చేశామన్నారు. కానీ తమకు జనసేన పార్టీ ఇన్‌ఛార్జ్ అలహరి సుధాకర్ నుండి కానీ, టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి కానీ తమకు వారు చేపట్టే కార్యక్రమాలకు ఆహ్వానం పిలవడం కానీ, సమాచారం ఇవ్వడం కానీ లేదన్నారు. వారి తీరు మారక పోతే రేపు జరగబోయే ఎన్నికల్లో తమ తరుపున జనసేన రెబెల్ అభ్యర్థి బరిలో ఉంటారని వారు హెచ్చరించారు. జనసేన 32వ వార్డు ఇన్‌ఛార్జి బెల్లంకొండ మస్తాన్ బాబు, 34వ వార్డు ఇన్‌ఛార్జి మంగళగిరి శ్రీనివాసులు, కాకుమాని వహీంద్ర, ఉప్పాల వెంకటకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

నవోదయ పరీక్షల్లో విద్యార్థి ప్రతిభ



ప్రజాశక్తి-మర్రిపాడు : నవోదయ ప్రవేశ పరీక్షలో తిమ్మాయపాలెం ప్రాథమిక పాఠశాల విద్యార్థి గొనేపూటి వెంకట యశ్వంత్ ప్రతిభ కనబరచి జవహర్ నవోదయ విద్యాలయం కృష్ణాపురంలో 6వ తరగతిలో సీటు సాధించాడు. తిమ్మాయపాలెం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శివరామిరెడ్డి శిక్షణలో ఎలాంటి కోచింగ్ లేకుండానే నవోదయ ఎంపికవడంపై తల్లిదండ్రులు, గ్రామస్తులు, పాఠశాల ఉపాధ్యాయులు పలువురు అభినందించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన సరస్వతి వెంకయ్య మాట్లాడుతూ పాఠశాల ఉపాధ్యాయులు ఎంతో నిబద్ధతతో, అంకితభావంతో పని చేస్తూ విద్యార్థుల ప్రగతికి ఎంతగానో కృషి చేస్తున్నారని, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శివరామిరెడ్డి ఏ పాఠశాలలో పనిచేసే ఆ పాఠశాలలో విద్యార్థులకు ప్రతి సంవత్సరం నవోదయ శిక్షణ ఇస్తూ నవోదయ సీట్లు సాధిస్తున్నారని, అలాంటి ఉపాధ్యాయుడు ఈ పాఠశాలలో పనిచేయడం పాఠశాల విద్యార్థుల అదృష్టంగా భావిస్తున్నామని, శివరామిరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయుల పనితీరును ప్రశంసించారు.

భోజన ప్యాకెట్లు అందజేత



ప్రజాశక్తి-కావలి : విజయభారత్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు వై.కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో షేక్ జమీల్ బాషా దాతృత్వంతో రంజాన్ పండుగ, పర్వదినం సందర్భంగా సోమవారం బుడంగుంట గిరిజన కాలనీలో 100మంది నిరుపేద గిరిజనులకు బిర్యాని, అరటిపండ్లు, పిల్లలకు బిస్కెట్ పాకెట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు షేక్ భాదర్ బాష మాట్లాడుతూ విజయ భారత్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు కిరణ్‌కుమార్ ప్రియమిత్రులు, జమీల్ బాషా ముస్లిములకు పవిత్రమైన రంజాన్ పండుగ, 11న జరిగే నేపథ్యంలో ఈరోజు బుడంగుంట గిరిజన కాలనీలోని నిరుపేదలకు, బిర్యాని, అరటిపండ్లు, బిస్కెట్ పంపిణీ చేయడం, చాలా మంచి కార్యక్రమమని తెలిపారు. ఈ పవిత్ర రంజాన్ మాసంలో నిరుపేదలకు దాన, ధర్మాలు చేయాలని కోరుకుంటూ ముఖ్యంగా కిరణ్‌కుమార్ వారి మిత్రులు జమీల్ బాషాలను అభినందించి తెలుపుతున్నారు. కార్యక్రమంలో వై.వనజ, రత్నమ్మ ఫౌండేషన్ ఎంవిఎస్ ప్రసాద్ రావు, గుడ్‌మెన్ బ్రహ్మయ్య, ట్రస్ట్‌సభ్యులు మహేష్, త్యాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

నాడు-నేడు పనులు పరిశీలన

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలోని వెంగంపల్లి, మంచాలపల్లి గ్రామంలోని ఉన్నత పాఠశాల, దేవరాయపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో జరుగుతున్న నాడు-నేడు పనులను సోమవారం ఎంఇఒ-2 కాలంరెడ్డి ప్రభాకర్ రెడ్డి పరిశీలించారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.


ఉత్తుత్తి బటన్‌లు నొక్కడం అన్యాయం



నిరసన చేపడుతున్న నాయకులు

ప్రజాశక్తి-అల్లూరు
బడుగు వర్గాల పథకాలకు ఉత్తుత్తి బటన్‌లు నొక్కడం అన్యాయం జగనన్న అని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి వ్యాఖ్యానించారు. సోమవారం అల్లూరులోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించి నిరసన తెలియ జేశారు. ఈ సందర్భంగా దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత నెల 5వ తేదీన జగనన్న నాయకత్వంలో విద్యాదీవెన, వసతి దీవెన, చేయూత, ఈబిసి పథకం రైతుసంక్షేమ పథకం ఆరు పథకాలకు బటన్ నొక్కి, ఒక్క పథకానికి కూడా డబ్బు పడక పోవడం వల్ల కాలేజీల్లో వృత్తి విద్యా కోర్సులు చదివే దళిత, గిరిజన విద్యార్థులు కన్నీళ్లు పెట్టుకొంటు న్నారని తెలిపారు. కాలేజ్ యాజమాన్యం అకౌంట్‌లో డబ్బులు ఎప్పుడో పడుతాయని ముందు తమ కాలేజ్ ఫీజ్ చెల్లించాలని తెలుపుతున్నారన్నారు. వృత్తి విద్యాకోర్సుల్లో రూ.40వేలు కట్టాలని, తల్లిదండ్రులకు పిల్లలు ఫోన్ చేసి ఏడుస్తు న్నారని తెలిపారు. వసతి దీవెనకు విద్యార్థుల బిల్లులు ఒక్కొక్క రికి రూ.12వేల నుంచి రూ.18వేల దాకా వచ్చి ఉన్నాయని తెలిపారు. ఆ డబ్బులు కడితేనే హాస్టల్లో ఉంచుతాము లేకుండా పంపించి వేస్తామని చెబుతున్నారని తెలియ జేశారు. రూ.18500 కూడా మహిళలకు పడకపోవడంతో బడుగు వర్గాల మహిళలు దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారని తెలిపారు. ప్రతి దళిత, గిరిజన విద్యార్థులు కన్నీళ్లు పెట్టుకొని ఏడుస్తున్నారని తెలిపారు. ఈ విధంగా జగనన్న మోసం చేయడం తగదన్నారు. రూ.40 వేల కోట్లు బటన్ నొక్కి ప్రారంభించామని ఘనంగా చెప్పు కొంటూ ప్రారంభోత్సవాలు చేసుకొని మీటింగ్‌లు పెట్టడం బడుగు వర్గాలను మోసం చేయడం కాదా అని తెలిపారు. ఈ సంక్షేమ పథకాలకు ఎన్నికల కోడ్ అడ్డుగా లేదు కదా అని తెలి పారు. ప్రభుత్వం వెంటనే జగనన్న స్పందించి వసతిదీవెన, విద్యాదీవెన బడుగు వర్గాలకు పథకాలకు డబ్బులు వేస్తే అసెంబ్లీ ఎన్నికలు శాంతంగా జరుగుతుంద న్నారు. సాదు ప్రసాద్, వెంకయ్య, గోళ్ల దాసు, దర్శిగుంట వెంకయ్య, పోలయ్య తదితరులున్నారు.

ప్రత్యేక హోదా కాంగ్రెస్‌కే సాధ్యం


మాట్లాడుతున్న నెల్లూరు ఎంపి అభ్యర్థి కె.రాజు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇచ్చేది ఒక్క కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని, ప్రజలందరూ కాంగ్రెస్‌ను ఆదరించాలని కాంగ్రెస్ నెల్లూరు ఎంపి అభ్యర్థి కె.రాజు పేర్కొన్నారు. ఆత్మకూరు పట్టణంలోని ఆత్మకూరు నియోజకవర్గ ఎంఎల్ఎ అభ్యర్థి చేవూరు శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నెల్లూరు కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి కె.రాజు హాజరయ్యారు. కార్యకర్తలకు పార్టీ సిద్ధాంతాల వివరించి ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఎంపి అభ్యర్థి కె.రాజు మాట్లాడుతూ తాను నెల్లూరు జిల్లాలో కలెక్టర్‌గా ఉన్న సమయంలో అక్షరాస్యత సంస్కరణల ద్వారా 60వేల మంది నిరక్షరాశు లను అక్షరాసులుగా తీర్చిదిద్దానని తెలిపారు. అలాగే సారా ఉద్యమంలో ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా మహిళల పక్షాన నిలబడి ఉద్య మాన్ని తీవ్రస్థాయిగా తీసుకువెళ్లేందుకు తీవ్ర స్థాయిలో సహకరించాలని తెలిపారు. ఎన్నికల్లో ఎ-2 నిందితుడిగా ఉన్న విజయసాయిరెడ్డిని కాంగ్రెస్ పార్టీ నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థిగా ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ దుర్మార్గపు పాలనను అంతమొందించాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని కోరారు. ప్రత్యేక హోదా ఒక్క కాంగ్రెస్ పార్టీకే సాధ్యపడుతుందన్నారు. నెల్లూరు ఎంపి అభ్యర్థిగా తాను ఎందుకు పోటీ చేయాల్సిన అవసరం ఉందని, ఒక దళిత నాయకుడు ఈ నియోజకవర్గానికి ప్రాతినిథ్యం వహిస్తే ఈ నియోజకవర్గ అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంటుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపొందితే రాహుల్ గాంధీ ప్రధాని అవుతారని, వారు ప్రధాన మంత్రి అయితే ఆయన సంతకం చేసే మొదటి ఫైల్ ప్రత్యేక హోదా అని తెలియజేశారు. ప్రత్యేక హోదా వస్తే, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, అనేక కంపెనీలు వస్తాయని, నిరుద్యోగం అంతం చేయొచ్చన్నారు. కావున ఎంపి అభ్యర్థిగా కె.రాజు అనే తనను, ఎంఎల్ఎ అభ్యర్థిగా చేవూరు శ్రీధర్ రెడ్డిని ఆశీర్వదించాలని ఆయన కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉగాది శుభాకాంక్షలు



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్
కొత్త ఆశలకు, కలలకు, కృషి నాంది పలికే శుభదినం ఉగాది అని, ఈ సంవత్సరం అందరి జీవితాల్లో శ్రేయస్సు, సంతోషం నింపాలని కోరుకుంటున్నట్లు ఆత్మకూరు నియోజకవర్గ ప్రజలకు ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. క్రోధి నామ సంవత్సరం మనలోని కోపాన్ని, ద్వేషాన్ని జయించి ప్రేమ, సహనంతో ముందుకు సాగాలనే స్ఫూర్తినిస్తుందన్నారు. కొత్త లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని యువతరం ముందుకు సాగాలని కోరుకుంటున్నట్లు ఎంఎల్ఎ ఆకాంక్షించారు.

నిరుపేదలకు ఆర్థిక సాయం



ప్రజాశక్తి-ఉదయగిరి
రంజాన్ పండుగ చేసుకోలేని నిరుపేద కుటుంబాలకు దిలావర్ భాయ్ వెల్ఫేర్ అండ్ రిలీఫ్ ఆర్గనైజేషన్ ఆర్థిక సహాయం చేస్తుంది. ఆదివారం ఆర్గనైజింగ్ సభ్యులు మాట్లాడుతూ రంజాన్ మాసం సందర్భంగా రంజాన్ పండుగ చేసుకోలేని నిరుపేద కుటుంబాలకు ఆర్థికసాయం చేసే కార్యక్రమాన్ని చేపడుతున్నామని, అందులో భాగంగా దాదాపు రూ.50వేలను తమ సభ్యుల నుంచి సేకరించి ఒక్కొక్క కుటుంబానికి రూ.1500 నుండి రూ.3వేల వరకు ఆర్థిక సాయాన్ని అందజేస్తున్నామన్నారు. ఈ ఆర్థిక సాయం చేసే వారు చేతి వృత్తులు, కూలి పనులు, ఇతర చిన్నచిన్న వ్యాపారాలు చిరుద్యోగులన్నారు. తమ చేతనైన సహాయం పేదలకు అవసరార్థులకు చేయాలనే మంచి సంకల్పంతో ఈ సంస్థను ఏర్పాటు చేశామన్నారు. ఈ సంస్థ చేసే కార్యక్రమాలు ఫుడ్ కిడ్స్ పంపిణీ, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఆర్థిక సహాయం, పండుగలు చేసుకోలేని నిరుపేదలకు ఆర్థికసాయం, సమాజంలోని చెడు రుగ్మతలను రూపుమాపేందుకు యువకులకు కౌన్సిలింగ్, ప్రభుత్వ పథకాల కోసం దరఖాస్తు చేయడానికి సహాయపడడం, పేద ఆడపిల్లల వివాహానికి సహాయ సహకారాలు అందించడం, ఇతర రిలీఫ్ పనులు చేయటం అన్నారు. కార్యక్రమంలో అధ్యక్షులు షేక్ రఫీ పెయింటర్, కార్యదర్శి షేక్ ముక్తియార్ కొలిమి పని మసూద్, నస్రుల్లా, దావూద్, దావూద్ అహ్మద్, అలీ, తారీఖ్ అజీస్, అలీం, దిలావర్, మహబూబ్ బాషా, అశ్వాక్ హుమయిన్ పాల్గొన్నారు.

హోం ఓటింగ్‌పై అవగాహన

ప్రజాశక్తి-అనంతసాగరం : రెవెన్యూ కార్యాలయంలో సోమవారం హోం ఓటింగ్‌పై డిప్యూటీ తహశీల్దార్ గిరీష్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 85యేళ్ల వృద్ధులు, వికలాంగులు గ్రామాల్లో గుర్తించిన వారికి ఇంటి వద్దకే పోలింగ్ అధికారులు వచ్చి ఓటు నమోదు చేసుకుంటా రని, రెవెన్యూ అధికారులకు ఆయన సూచించారు. ఆర్ఐ రమేష్, తదితరులున్నారు.

వైసిపిలో చేరికలు



ప్రజాశక్తి-కావలి : బోగోలు మండలం కోళ్లదిన్నె గ్రామం టిడిపి నుండి గూపి వెంకటరమణ, పులి మహేంద్ర, ఎంఎల్ఎ సతీమణి రామిరెడ్డి ఆదిలక్ష్మి సమక్షంలో వైసిపిలో చేరారు. వీరికి వైసిపి కండువాలు కప్పి పార్టీలోకి ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి సతీమణి ఆదిలక్ష్మి ఆహ్వానించారు.

అసత్య ప్రచారాలు మానుకోవాలి


మాట్లాడుతున్న కాకర్ల సురేష్

ప్రజాశక్తి-ఉదయగిరి
ఓటమి భయంతోనే వైసిపి నాయకులు సోషల్ మీడియా వేదికగా అసత్య ప్రసారాలు చేస్తున్నారని వాటిని తిప్పి కొట్టాలని ఉమ్మడి ఎంఎల్ఎ అభ్యర్థి కాకర్ల సురేష్ పేర్కొన్నారు. సోమవారం వింజ మూరు మండలంలోని చాకలికొండ జనార్ధనపురం పంచాయతీల్లో పల్లెపల్లెకు కాకర్ల ఇంటింటి ప్రచారాన్ని ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్ నిర్వహిం చారు. ఈ సందర్భంగా పల్లె ప్రజలు బ్యాండ్ మేళం బాణసంచాలు పూల వర్షంతో ఘన స్వాగతం పలికి అడుగడుగునా నీరాజనాలు పలికారు. ఈ సందర్భంగా కాకర్ల సురేష్ మాట్లాడుతూ పురిటి గడ్డపై మమకారంతో జీవితాల్లో వెలుగులు నింపేందుకు వచ్చానని ఒక్క అవకాశం ఇచ్చి ఆశీర్వదించండి కొన్ని జీవితాలు మారుస్తానని ఈ ప్రాంతాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో చేసిన అభివృద్ధి మాత్రమే పల్లెల్లో కనిపిస్తుందని వైసిపి వల్ల ఒరిగిందేమీ లేదన్నారు. జగన్మోహన్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను తుంగలో తొక్కారన్నారు. గత 40యేళ్లుగా పాలిస్తున్న మేకపాటి కుటుంబం వల్ల ఎక్కడి వేసిన గొంగళి అక్కడే ఉంది తప్ప ముందుకు పోలేదన్నారు. మార్పు కావాలంటే అజాతశత్రువు అపర భగీరథుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని ఎంపిగానూ, అదేవిధంగా ట్రస్టు ద్వారా ప్రజల ఆరోగ్యం కోసం పాటుపడు తున్న కాకర్ల సురేష్ అను తనను ఆశీర్వదించాలని కోరారు. ఏ మాత్రం పొరపాటు జరిగిన రాష్ట్రం అంధకారం అవుతుందని, పిల్లల జీవితాలు ప్రశ్నార్థకంగా మారుతాయని, ఒకే ఒక్క అవకాశం ఇవ్వండి మార్పు తీసుకొస్తానన్నారు. అదేవిధంగా వైసిపి నాయకులు మైండ్ గేమ్ ఆడుతున్నారని దాన్ని తిప్పి కొట్టవలసిన అవసరం ఉందన్నారు. అబద్ధాల ప్రభుత్వాన్ని ఓడించి నిజాన్ని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు కూనల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అన్నదాన ప్రభు ఆరోగ్య ప్రదాత అభాగ్యుల ఆపద్బాంధవుడు కాకర్ల సురేష్ అని ఆయన్ను గెలిపించుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి, మాజీ కన్వీనర్ గూడా నరసారెడ్డి, క్లస్టర్ ఇన్‌ఛార్జి దంతులూరు వెంకటేశ్వరరావు, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, మాజీ ఎఫ్‌సిఐ డైరెక్టర్ అంకినపల్లి ఓబుల్ రెడ్డి, సీనియర్ నాయకులు వనిపెంట సుబ్బారెడ్డి, గణపం సుదర్శన్ రెడ్డి, ఆరికొండ శ్రీనివాసులు, బయ్యపు రెడ్డి, కేశవులురెడ్డి, జనసేన మండల అధ్యక్షులు బండారు సత్యనారాయణ, స్థానిక మాజీ సర్పంచ్ రమణారెడ్డి సర్పంచ్ సుబ్బలక్ష్మి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్
ఆత్మకూరు మండలం రామస్వామిపల్లిలో ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి, ఎంపి విజయ సాయి రెడ్డికి మద్దతుగా సోమవారం రూరల్ వైసిపి నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. లంచం, అవినీతి లేని గ్రామ స్వరాజ్యం కావాలంటే జగన్మోహన్ రెడ్డిని మళ్లీ సిఎంగా చూడాలని, సంక్షేమ కార్యక్రమాలు, ఆత్మకూరు అభివృద్ధి ఇలానే కొనసాగాలంటే ఎంఎల్ఎ, ఎంపి అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి, జెడ్‌పిటిసి ప్రసన్న లక్ష్మి, సిండికేట్ ఫార్మసీ సొసైటీ చైర్మన్ సానా వేణుగోపాల్ రెడ్డి, బోయిల సిరివెళ్ల సర్పంచి వెంకటేశ్వర్లు, రూరల్ నాయకులు పాల్గొన్నారు.


పరికరాలను పరిశీలిస్తున్న అధికారులు

డ్రిప్ పరికరాలు పరిశీలన

ప్రజాశక్తి-మర్రిపాడు
మండలంలోని తిక్కవరంలో 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఎపిఎంఐపి ద్వారా చిన్న, సన్న కారు రైతులకు సుధాకర్ కంపెనీ రాయితీతో ఇచ్చిన డ్రిప్పు పరికరాలను, సాగుచేసిన పంటలను సోమవారం ఎపిఎంఐపి రాష్ట్ర ఒఎస్‌డి ఎం.వెంకటేశ్వర్లు పరిశీలించారు. ప్రభుత్వం ద్వారా రైతులకు అందించిన డ్రిప్పు పరికరాలు ఎలా ఉపయోగ పడుతున్నాయని రైతులను అడిగి తెలుసుకున్నారు. బోర్ల ద్వారా నీరు కట్టే దానికంటే చాలా నీరు ఆదా అవుతుందని రైతులు సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం అందించే ప్రతి పథకాన్ని చక్కగా సద్వినియోగం చేసుకొని తద్వారా అభివృద్ధి చెందాలని రైతులకు ఒఎస్‌డి సూచించారు. ఆయనవెంట ఎపిఎంఐపి జిల్లా ఎంఐ ఇంజనీర్ బాలాజీ, ఎమ్ఐడిసి నరేష్, సుధాకర్ కంపెనీ ప్రతినిధి డి.ఉపేంద్ర, రైతులు ఉన్నారు.

టిడిపిలో చేరికలు

ప్రజాశక్తి-కావలి
కావలి పట్టణం 15వ వార్డు బుడంగుంట కాలనీ నుండి పెద్ద ఎత్తున వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు టిడిపిలో చేరారు. సోమవారం కావలి టిడిపి కార్యాలయంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దార్ల శివకుమార్, వెంకటేష్, అంకయ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో 80 మంది టిడిపిలో చేరారు. కావలి టిడిపి- జనసేన ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి పార్టీ కండువాలు కప్పి టిడిపిలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని వారికి హామీ ఇచ్చారు.



'ఉపాధి' కూలీలు జాగ్రత్తలు వహించాలి

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలో ఉపాధి హామీ పనులకు వెళ్లే కూలీలు ఎండ తీవ్రత దృష్ట్యా జాగ్రత్తలు వహించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ గోపినాథ్ తెలిపారు. సోమవారం ఆయన భీమవరంలో జరుగుతున్న ఉపాధి పనులను పరిశీలించి సూర్య కిరణాలు వల్ల వడదెబ్బ తగిలే ప్రమాదం ఉందని ప్రభుత్వం హెచ్చరికలు జారీ చేసిందన్నారు. పనులకు వెళ్లే కూలీలు ఒఆర్ఎస్ ప్యాకెట్ తీసుకోవడం వల్ల వడదెబ్బ ప్రమాదం నుండి తప్పించుకోవచ్చన్నారు. వడదెబ్బ తగిలిన వ్యక్తికి ఒక్కసారిగా 105జ్వరం వస్తుందన్నారు. సూర్యకిరణాలు నేరుగా తలపై కొట్టడంతో వడదెబ్బ వల్ల మనిషి పట్టు కోల్పోవడమే కాక, నడవలేక, మాట్లాడ లేరన్నారు. వడదెబ్బ తగిలిన వ్యక్తి ఒంటిపై తడిగుడ్డ కప్పి, చల్లటి గాలి వీచే ప్రదేశంలో పడుకో పెట్టాలని సూచించారు. లీటరు నీటిలో ఒక ఓఆర్ఎస్ ప్యాకెట్‌ను కలుపుకొని తాగాలన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లకు ఒఆర్ఎస్ ప్యాకెట్లు అందజేస్తామని వారు కూలీలకు ఇవ్వాలన్నారు. డాక్టర్‌వెంట వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు ఉన్నారు.

'శ్రీచైతన్య' విద్యార్థి ప్రతిభ



ప్రజాశక్తి-కావలి
ఇటీవల విడుదలైన ఇంటర్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలింపియాడ్ ఫలితాలలో సెకండ్ లెవెల్‌లో కావలి శాంతి నగర్ బ్రాంచ్ శ్రీచైతన్య స్కూలు 6వ తరగతి విద్యార్థి పి.శ్రీ జెనిత్, ల్యాప్‌ట్యాబ్‌ను బహుమతిగా సాధించాడు. సోమవారం పాఠశాలలో ఈ బహుమతిని కావలి డిప్యూటీ డి.ఇ.ఒ. పి.రఘురామయ్య విద్యార్థిని అభినందించి అందజేశారు. ఈ సందర్భంగా శ్రీచైతన్య పాఠశాలల ఎ.జి.ఎం.కొండారెడ్డి మాట్లాడుతూ తమ విద్యార్థులు అన్ని రకాల ఒలింపియాడ్‌లలో లాప్టాబ్, స్మార్ట్‌వాచ్, లక్ష రూపాయల విలువైన బహుమతులను సాధించడం తమ విద్యాసంస్థకే గర్వకారణంగా ఉందని కొనియాడారు. కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల ప్రిన్సిపాల్ జి.శైలేష్ కుమార్ మాట్లాడుతూ తమ పాఠశాలలో ఉన్న ఐపిఎల్ ప్రోగ్రామ్ వల్ల తమ విద్యార్థులు ఇలాంటి ఎన్నో విజయాలను సాధించగలుగుతున్నారన్నారు. అనంతరం పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఇన్‌ఛార్జులు, విద్యార్థులను అభినందించి, వారి తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు.

వలంటీర్ తొలగింపు

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలోని కామిరెడ్డిపాడు సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న వలంటీర్‌ను విధుల నుంచి తొలగించినట్లు ఎంపిడిఒ తాజ్ మస్రూర్ సోమవారం తెలిపారు. ఎన్నికల కోడ్ నియమావళి ఉల్లంఘనలో భాగంగా వలంటీర్‌ను తొలగించామన్నారు.

ఎన్నికల ప్రచారం




ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్
రాష్ట్రంలో జగనన్న అందించిన సుపరిపాలనతో ప్రజాక్షేత్రంలో తాము సింగిల్ గానే వచ్చి ప్రజలందరితో కలుస్తామని, తమకు ఎదురుగా ఎంతమంది వచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగానే ఉన్నామని ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని 6వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారానికి వచ్చిన ఎంఎల్ఎ మేకపాటికి స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం జరిగిన మీడియా సమావేశంలో ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నుంచి ఆత్మకూరు నియోజకవర్గంలో ప్రచారం నిర్వహించేందుకు ఐదు మంది ప్రజాప్రతినిధులు వచ్చారని, వారిలో ముగ్గురు తాజా శాసనసభ్యులు కాగా మరో ఇద్దరు మాజీ శాసనసభ్యులు ఉన్నారన్నారు. గత సంవత్సర కాలం నుండి తాను బలమైన ప్రత్యర్థిని కోరుకుంటూ వస్తున్నామని, ఇంతమంది తనకు ప్రత్యర్థులుగా వచ్చి ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తుంటే తమకు జగనన్న ఇచ్చిన బలం అర్థమవుతుందన్నారు. వైసిపి పాలనలో రాష్ట్రం అగ్రికల్చర్ గ్రోత్‌లో రెండవస్థానం, జిడిపిలో 4వ స్థానంలో నిలిచిందన్నారు. ప్రతిపక్ష ప్రభుత్వ హయాంలో 14 స్థానంలో ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వంలోని నీతిఅయోగ్ ఈ స్థానాలను లెక్క చేస్తుందని, దేశంలోనే పేదరికం అత్యధికంగా తగ్గుముఖం పట్టిన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచిందని, ఇదంతా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సంక్షేమ పాలనకు నిదర్శనమన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మీద ఉన్న ప్రజాభిమానం గత రెండు సిద్ధం సభలే సాక్ష్యంగా నిలుస్తున్నాయన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని సారథ్యంలో మరింత అభివృద్ధిలోకి వచ్చి జిడిపిలో మొదటిస్థానంలో నిలవడం ఖాయమన్నారు. గతంలో ఆత్మకూరు నియోజకవర్గంలో ఇద్దరు ప్రజాప్రతినిధులు పోటీలో నిల్చున్న సమయంలో టూరిస్టు నాయకులు డబ్బులతో ప్రజాభిమానం పొందేందుకు వచ్చారని, కానీ ప్రజల్లో నిలిచిన నాయకుడికే ప్రజలు మళ్లీ పట్టం కట్టారన్న విషయం గుర్తు చేసుకోవాలన్నారు. ఆత్మకూరు మున్సిపల్ బస్టాండ్ నిర్మాణం పూర్తిగా ఎంజిఆర్ ఫౌండేషన్ ద్వారా నిర్మించామని, దాని చుట్టూ ఉన్న రోడ్డు మాత్రమే నుడా నిధులతో నిర్మాణం చేపట్టినట్లు వివరించారు. రాష్ట్రంలో ప్రజలందరికి సంక్షేమాన్ని అందించిన జగన్‌మోహన్ రెడ్డి వెంట నడిచేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారన్నారు.

సోమిరెడ్డి శృతిరెడ్డి ప్రచారం

ప్రజాశక్తి-వెంకటాచలం

వచ్చే నెల 13వ తేదీ జరిగే సార్వత్రిక ఎన్నికల్లో సర్వేపల్లి ఎమ్మెల్యే కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తన మామయ్య సోమిరెడ్డి చంద్రమో హన్ రెడ్డిని ఆదరించాలని సర్వేపల్లి నియోజక వర్గ టిడిపి సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సతీమణి సోమిరెడ్డి శృతిరెడ్డి కోరారు. మండలంలోని తిరుమలమ్మ పాలెం గ్రామంలో సోమవారం జరిగిన ఎన్నికల ప్రచారంలో ఆమె పాల్గొన్నారు.ప్రతి ఇంటికి వెళ్లి బాబు సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. గ్రామానికి ఎప్పటినుంచో చిరకాల కలగా ఉన్న హై లెవెల్ వంతెన నిర్మాణం, శ్మశాన వాటిక అభివృద్ధి తన సహకారం కృషి ఉంటుంద న్నారు.కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు గుమ్మడి రాజా యాదవ్, నాయకులు పత్రి మల్లికార్జున్, షేక్ సత్తార్ సాహెబ్, నందకుమార్, పోలయ్య, శ్రీనివాసులు తదితరులున్నారు.


మాట్లాడుతున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

వైసిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-వెంకటాచలం

సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి జన్మలో గెలవలేడని మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి తెలిపారు. మండలంలోని చౌటపాలెంకు చెందిన 12 కుటుంబాలు తెలుగుదేశం పార్టీ వీడి వైసిపిలో చేరారు. వైసిపిలో చేరిన వారిని మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా మంత్రి కాకాణి మాట్లాడుతూ సోమిరెడ్డి అవినీతి తప్ప అభివృద్ధి చేత కాదని, సోమిరెడ్డి జన్మలో గెలవలేడని తనసొంత తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తెలుపుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు మందల వెంకటశేషయ్య, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ కోటంరెడ్డి

నియోజకవర్గ అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

నెల్లూరు రూరల్ నియోజక అభివృద్ధికి కృషిచేస్తానని నెల్లూరు రూరల్ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోటం రెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొ న్నారు.నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని కంద మూరు గ్రామంలో సోమవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం రెండూ జరగాలంటే అనుభవజ్ఞుడైన చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి చేసు కుందాం మన్నారు. వైసిపి నాయకుల బెదిరిం పులకు వలంటీర్లు భయపడి రాజీనామాలు చేయొద్దని, ప్రజలకు సేవచేసే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ తొలగించమని, యథావిధిగా చంద్రబాబు కొనసాగించి వారికి ఇంకా మెరుగైన సౌకర్యాలు కల్పిస్తా మన్నారు.కందమూరు గ్రామ ప్రజలు తనను గత రెండు ఎన్నికల్లో గుండెల్లో పెట్టుకున్నారని, మీ నమ్మకానికి మీ ఆశలకు అనుగుణంగా పనిచేస్తానన్నారు.

పాతపాళెంలో పోలీస్ పికెటింగ్

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం సి ఆర్ పాలెం పంచాయతీ పాతపాలెంలో గ్రామస్తుల అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సోమవారం పోలీసులు పికెటింగ్ ఏర్పాటు చేసినట్లు బిట్రగుంట ఎస్ఐ బొజ్జ తెలిపారు. ఆయన మాట్లాడుతూ సి ఆర్ పాలెం పంచాయతీ పాతపాలెంకు సర్పంచి గిరి సరిగ్గా పనులు చేయడం లేదని, ఆ గ్రామ కాపులు సర్పంచులు వెలివేయాలని అనడంతో


కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

విషయం తెలుసుకున్న సర్పంచ్ గిరి 5వ తారీఖున పాతపాలెం గ్రామస్తులతో వాదోపవాదానికి దిగడంతో నాని, కామయ్యలకు బలమైన గాయాలవడంతో నెల్లూరు అపోలో హాస్పిటల్‌లో చేర్పించారని, నెల్లూరులో 7వ తారీఖున కేసు నమోదు చేశారని, పాతపాలెం గ్రామస్తుడు ప్రళయ కావేరి గోవిందయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని తెలిపారు. గ్రామంలో ఎటువంటి గొడవలు జరగకుండా కాపులతో, గ్రామస్తులతో మాట్లాడి పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

స్నేహితుడికి చేయూత

ప్రజాశక్తి-ఉదయగిరి

స్నేహితుడి ఇంట్లో పండుగకు తోటి మిత్రులు రూ.8500 చేయూతను అందజేశారు. సోమవారం స్థానిక పట్టణంలో తమతో పాటు కలిసి చదువుకున్న, తమతో కలిసి మెలిసి తిరిగిన తమ చిన్న నాటి స్నేహితుడు హుస్సేన్ బాషా ఇంట్లో పండుగ కోసం తన స్నేహితులు పదవ తరగతి 1993 బృందం చేయూత అందించారు. హుస్సేన్ బాషా ఆరోగ్యం పూర్తిగా దెబ్బతిని ఎలాంటి పని చేయలేని పరిస్థితిలో ఉన్నాడని తెలుసుకొని బాల్య స్నేహితులు హుస్సేన్ బాషా తలుపు తట్టారు. 1993 బృందంలో కొందరు కలిసి రూ.8500 పండుగ ఖర్చుల కోసం అందజేశారు. ప్రతీ మిత్ర బృందంలోనూ ఉన్న వాళ్లు లేని వాళ్లు ఉంటారు కానీ మనసున్న వాళ్లు అరుదుగా ఉంటారు. సాయం ఎంత అనేదానికంటే అవసరానికి ఆదుకోవటం చాలా గొప్ప ఈ సంఘటన మరి కొందరికి స్ఫూరి నిస్తుందన్న ఉద్దేశంతో ఈ సాయాన్ని బయటకు చెప్పామని, ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. కార్యక్రమంలో మున్నా, పజిల్, సుభాని, నసిర్ సయ్యద్ సుభాని, ఖాజామిత్రులు పాల్గొన్నారు.

చలివేంద్రాలను ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి-కావలి: కావలి పట్టణంలో వేసవిలో ఎండ తీవ్రత పెరిగి, వడగాలులు వీస్తున్న సమయంలో గొంతెండిపోయి దాహార్తికి గురవుతున్న బాటసారులకు వారి దాహం తీర్చేందుకు మున్సిపాలిటీ ఆధ్వర్యంలోనూ, ఇతర దాతల సహకారంతోనూ చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ప్రముఖ న్యాయవాది, సామాజిక సేవకుడు ఇస్కల సాయిప్రసాద్ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఇటీవల కాలంలో వాతావరణ శాఖ వారు ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుందని తెలియజేసి ఉన్నారని, కావున ప్రతినిత్యం చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, ముఖ్యంగా బలహీన వర్గాల ప్రజలఅవసరాల నిమిత్తం పట్టణంలోకి వస్తూ ఉంటారని తెలిపారు. పట్టణంలో పని ముగించి కొని తిరిగి వెళ్లాలంటే ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుందన్నారు. అలాంటప్పుడు అధిక ఉష్ణోగ్రత వల్ల తీవ్ర దప్పికకు పేద ప్రజలు గురవుతూ ఉంటారని, కావున ప్రతి ఒక్కరూ నీరు కోసం డబ్బు వెచ్చించి దాహం తీర్చుకోవాలంటే గ్రామీణ, పేద ప్రజలకు కష్టతరమవుతుందన్నారు. కావున వెంటనే ప్రభుత్వంలో పనిచేసే వివిధ శాఖల వారు స్పందించి చలివేంద్రాలను ఏర్పాటు చేసి బలహీన వర్గాల ప్రజలను ఎండ వేడిమి నుంచి దాహం నుంచి కాపాడే ప్రయత్నం చేయాలని, వడదెబ్బ తగలకుండా జాగ్రత్త వహించాలని సామాజిక కార్యకర్త, డిస్ట్రిక్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఐ.సాయి ప్రసాద్ ప్రకటనలో తెలిపారు.

విడవలూరులో ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-విడవలూరు

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ప్రజలు ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో తిరిగి ముఖ్యమంత్రి అవుతారని, విడవలూరు అంకమ్మ గుడి వద్ద సోమవారం జరిగిన బహిరంగ సభలో ఎంపి అభ్యర్థి విజయసాయి రెడ్డితో కలిసి నియోజకవర్గ ఎంఎల్‌ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా విజయసాయిరెడ్డి మాట్లాడుతూ ఎంతో నమ్మకంతో తన వద్దకు వచ్చి పార్టీలో చేరి ఎన్నికల సమీపిస్తున్న సమయంలో నెల్లూరు ఎంఎల్‌ఎ అభ్యర్థిగా ముస్లిం వ్యక్తికి ఇవ్వడం ఓర్చుకోలేని వ్యక్తులు పార్టీలు మారడం, వ్యతిరేకంగా పనిచేయడం తగదన్నారు.

ప్రజల ఆశీర్వాదం జగన్మోహన్ రెడ్డికి ఉందని, కోవూరు నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీతో వైసిపి జెండా ఎగరవేస్తామని వైసిపి ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. నల్లపరెడ్డి కుటుంబం కలహాలు లేని కుటుంబాన్ని ఎక్కడ ఎటువంటి లోటుపాట్లు లేకుండా కలిసికట్టుగా పనిచేస్తామని తెలిపారు. గ్రామాలలో ఎక్కడైనా ఎటువంటి లోటు పాట్లు ఉన్నా సరిదిద్దుకుంటామని తెలిపారు.

జనసేన, టిడిపిల నుంచి ఆరు గ్రామాల నుండి సుమారు 1000 మంది వైసిపి కండువా కప్పుకున్నారు. కార్యక్రమ ంలో నల్లపరెడ్డి రాజేంద్ర రెడ్డి, నల్లపరెడ్డి రంజిత్ కుమార్ రెడ్డి, పుండ్ల అచ్యుత్ కుమార్ రెడ్డి, కోటంరెడ్డి నవీన్ రెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ పనిచేయాలి

ప్రజాశక్తి-వరికుంటపాడు

2024 ఎన్నికల్లో టిడిపి ప్రభుత్వం ఏర్పడేలా నాయకులందరూ పని చేయాలని మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు పేర్కొన్నారు. ఆయన నేతృత్వంలో సోమవారం మండలంలోని పార్టీ కార్యాలయంలో పంచాయతీ ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా పార్టీ పరిశీలకులు చేజర్ల వెంకటేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజకీయ వ్యూహాలు ప్రచార కార్యచరణపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా వరికుం టపాడు మండల టిడిపి నాయకులు కార్యకర్తలు శక్తి వంచన లేకుండా శ్రమించాలన్నారు. ఎన్నికల ప్రచారాన్ని వేగవంతం చేసి ప్రతి ఇంటికి కరపత్రాలను అందించి వైసిపి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే అమలు చేయనున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి ప్రణాళికపై ప్రజల్లో చైతన్యం కల్పించాలన్నారు. సమావేశంలో కాకర్ల వెంకట్ టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు అమృల్ల, ఐటిడిపి నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షుడు షేక్ రసూల్, మండల స్థాయి టిడిపి నేతలు పాల్గొన్నారు.

వాల్ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ: స్థానిక కెవిఆర్ పెట్రోల్ సమీపంలోని కస్తూర్బా కళా క్షేత్రంలో... నెల్లూరు జిల్లా క్రైస్తవ సంఘం కాపరుల ఆత్మీయ సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా నెల్లూరు ఎంపి టీడీపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, నెల్లూరు సిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ, రూరల్ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా క్రైస్తవులు వారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం...పాస్టర్లు, క్రైస్తవులు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. ముందుగా సంగీత సాయంత్రం వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆత్మీయ సమావేశంలో డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడారు. టీడీపీ అధికారంలోకి రాగానే క్రైస్తవ సోదరులకి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు.

ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ: గతంలో నెల్లూరు సిటీని అద్భుతంగా తీర్చిదిద్దేందుకు అభివృద్ధి పనులు చేపట్టానని.. ప్రజలకు అనేక సంక్షేమ పథకాల అందించి వారి జీవితాలలో వెలుగు నింపానని.. ఆదరిస్తే మరిన్ని సేవలు అందించి అండగా ఉంటానని మాజీ మంత్రి నెల్లూరు సిటీ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొ న్నారు.నెల్లూరు నగరం 11వ డివిజన్ ఎన్టీఆర్ నగర్, ఆంజనేయస్వామి వారి విగ్రహం తదితర ప్రాంతాలలో సోమవారం ఆయన ప్రచార రథంపై ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయనకు అపూర్వ స్వాగతం పలికారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-వరికుంటపాడు: మండలంలోని విరువూరు గ్రామానికి చెందిన వైసిపి నాయకులు ముడియాల హనుమారెడ్డి కుమారుడు ముడియాల వెంకటేశ్వర్ రెడ్డి (25) ఆదివారం బెంగుళూరులో గుండెపోటుతో మరణించారు. మృతదేహాన్ని కుటుంబ సభ్యులు సోమవారం స్వగ్రామమైన విలువూరుకు తీసుకొచ్చారు. మరణవార్త విషయం తెలుసుకున్న ఉదయగిరి నియోజకవర్గ వైసిపి ఎంఎల్‌ఎ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఉదయం గ్రామానికి చేరుకొని మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. వైసిపి అన్ని వేళలా అండగా ఉంటుందని కుటుంబ సభ్యులకు తెలిపారు. ఆయనవెంట వైసిపి మండల నాయకులు, కార్యకర్తలున్నారు.

ఉగాది శుభాకాంక్షలు

ప్రజాశక్తి-సీతారామపురం: ఉదయగిరి నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకుడు సీతారామపురం మాజీ జెడ్‌పిటిసి దుగ్గిరెడ్డి గురవారెడ్డి నియోజకవర్గం ప్రజలకు క్రోధినామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ సందర్భంగా గురవారెడ్డి మాట్లాడుతూ ఉగాది పండుగ తెలుగు వారి సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిరూపంగా నిలుస్తుం దన్నారు. ఉగాది పచ్చడిలాగే అందరి జీవితాలు షడ్రుచుల సంగమంగా మారాలని, ప్రతిఒక్కరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు.

బిసిల సంక్షేమానికి కృషి

ప్రజాశక్తి-ఇందుకూరుపేట: బిసిల సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ కృషి చేస్తుందని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు రావెళ్ల వీరేంద్ర చౌదరి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని పాములవారిపాలెం గ్రామంలో జయహో బిసి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిసి నాయకులతో ముచ్చటించి వారి సమస్యలు అడిగి తెలుసు కున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో బిసిలకు పెద్దపీట వేస్తూ బీసీల సంక్షేమానికి కృషి చేశారన్నారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమమే టిడిపి ప్రభుత్వ ధ్యేయమన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయుకులు గంపల అనిల్, రంగారావు, జనార్దన్ గౌడ్, మధు, పి ఎల్ రావు, బొద్దుకూరు సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

నాయకులకు దిశానిర్దేశం

ప్రజాశక్తి-కావలి: కావలి నియోజకవర్గ, కావలి మండలం, ఒట్టూరు గ్రామ జనసేన నాయకులు, జనసైనికులతో కావలి నియోజ కవర్గ ఇన్‌ఛార్జి అళహరి సుధాకర్, రూరల్ అధ్యక్షుడు, గుడిపల్లి వెంక య్య అధ్యక్షతన శ్రీను ఆధ్వర్యంలో సోమవారం సమావేశమై, పార్టీ బలోపేతానికి రాబోయే రోజుల్లో తీసుకోవాల్సిన చర్యల గురించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా అళహరి సుధాకర్ మాట్లాడుతూ కావలిలో జనసేన ఓటింగ్ చాలా బలంగా ఉందన్నారు. కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అధ్యక్షుడు ఆలా శ్రీనాథ్, కృష్ణయ్య, నాగరాజు, నాయుడు భాస్కర్, అప్పనగిరి వెంకటరావు, చాపల హరికృష్ణ, విన్నీ బాబు, రసాని నాగార్జున, నవీన్, వంశీ, శశి, చందు, పవన్, కౌశిక్, తదితర నాయకులు పాల్గొన్నారు.